# రేవంత్ నోరు అదుపులో పెట్టుకో



ధర్మపురిలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర్

## నువ్వెంత..? నీ అనుభవమెంత

- మైకుదొరికిందని ఏది పడితే అది మాట్లాడితే నడువది
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డివి ఝూటా మాటలు
- ఇంకెన్నాళ్లూ ఈ దిగజారుడు రాజకీయాలు..
- మీ ఆటలు ఇక్కడ సాగవు
- ధర్మపురి ప్రజలు చైతన్యవంతులు..
- ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కరెంటు షాక్ పక్కా
- దేశంలోనే తెలంగాణ నంబర్ వన్..
- నంబర్‌వన్ సీఎం కేసీఆర్..
- రేవంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డిల వాఖ్యలపై
- ధర్మపురి అభ్యర్థి ఈశ్వర్ ఫైర్

ధర్మపురి, నవంబర్13: 'టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డీ నువ్వొక బచ్చా. నువ్వెంత..? నీ అనుభవమెంత.? మైకు దొరికిందని డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్లు లొడలొడ ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు ఊరుకోరు. నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది. ఇక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయన వయసు, అనుభవాన్ని మరిచి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నడు. ఇంకెన్నాళ్లూ ఈ దిగజారుడు మాటలు. మీ ఆటలు ఇక్కడ సాగవు. ప్రజలు అన్నీ గమనిస్తున్నరు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు మూడు గంటల కరెంటు షాక్ పక్కా అని' ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి, జీవన్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఈ మేరకు ధర్మపురి బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రెండ్రోజుల క్రితం ధర్మపురిలో నిర్వహించిన కాంగ్రెస్ సభలో రేవంత్ రెడ్డి, జీవన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నోటికి అడ్డూ అదుపులేని మూర్ఖుడిని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించిందని, అది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల పాలిట శాపంగా మారిందన్నారు. రేవంత్‌రెడ్డి బూటకపు మాటలు ధర్మపురిలో పనిచేయవని, కాకమ్మ కథలు నమ్మే పరిస్థితి ఇక్కడ లేదని, ధర్మపురి ప్రజలు చైతన్యవంతులని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలు తప్ప, ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే ప్రజలకు తిప్పలు తప్పవన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ధర్మపురి సభలో ఒక రాష్ట్ర నాయకుడిగా ఆ పార్టీ యొక్క మ్యానిఫెస్టో, వాళ్లు గతంలో చేసిన అభివృద్ధి గురించి చెప్పాల్సింది పోయి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం పైన, వ్యక్తులపైన బురదజల్లే ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. అలాగే సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి మాట్లాడిన మాటలకు 'నవ్వాలా, ఏడ్వాలా' అర్థం కాని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. మాట్లాడితే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అడ్డదిడ్డం మాట్లాడుతాడని, కాళేశ్వరం అనేది తెలంగాణ ప్రజల ముందు ఉన్న అభివృద్ధి ముఖచిత్రం అని స్పష్టం చేశారు. కాళేశ్వరం డ్యామ్ వద్ద నుంచి కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ దాకా 365 రోజులు నిండుకుండలా నీళ్లు ఉంటున్నాయన్నారు. సీఎం కేసీఆర్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో ఉన్నటువంటి నీటి వనరులను ఉపయోగించుకోవడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గోదావరి నదిలో ప్రతి సంవత్సరం 2వేల టీఎంసీలు నీళ్లు సముద్రం పాలవుతున్నాయని, అక్కడ ఒక ప్రాజెక్టు కట్టాలనిగానీ, రైతులకు నీళ్లు ఇవ్వాలనే జ్ఞానం ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. అప్పుడు చేతకాని దద్దమ్మలు ఇప్పుడు బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్రం మొత్తం సస్యశ్యామలమైందని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పనుల్లో కాళేశ్వరం అనేది ప్రజల ముందు కనబడుతున్న సజీవ సాక్ష్యం అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టవద్దని వందల కేసులు వేసిన చరిత్ర కాంగ్రెస్‌దని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని 60 ఏళ్లు పాలించిన చరిత్ర కాంగ్రెస్‌దని, అప్పుడు ప్రాజెక్టులు ఎందుకు కట్టలేదని, కరెంటు ఎందుకు ఇవ్వలేదని, రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలు ఎందుకు అమలు చేయలేదని, నీటితీరువా పన్ను, భూమి శిస్తు ఎందుకు వసూలు చేశారని దుయ్యబట్టారు.. వీటన్నింటిపై ప్రజలకు సమాధానం చెప్పితీరాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనాధారంగా మారిందని, ఇది ఎండిపోయిన నిజాంసాగర్‌కు లింక్ అయిందనీ, ఎస్సారెస్పీకి లింక్ అయిందన్నారు. శ్రీరామ్‌సాగర్ నిండకపోతే రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్‌ను నింపే ప్రయత్నం జరిగిందన్నారు. ఇంత గొప్ప భగీరథ ప్రయత్నాన్ని సమర్థించాల్సింది పోయి విమర్శించడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. పదేండ్ల నుంచి తెలంగాణలో ఒక్క ఎకరాకూడా ఎండకుండా చూసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆకలి చావులు, రైతు ఆత్మహత్యలు, అర్ధరాత్రి కరెంటుతో విషపురుగులు కుట్టి రైతులు చనిపోయిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. రేవంత్‌రెడ్డి తెల్వక మిడిమిడి జ్ఞానంతో మాట్లాడితే, జీవన్ రెడ్డికి అన్నీ తెలిసి అబద్ధాలు మాట్లాడం సరికాదన్నారు. జీవన్‌రెడ్డి ఇప్పటికీ తుమ్మిడిహట్టి గురించి మాట్లాడుతున్నారని, కాళేశ్వరం ఎందుకు అంటున్నారని..? అసలు ఆయన ఏం మాట్లాడుతున్నాడో.. ఆయనకే అర్థంకాని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం నీళ్లు ఏ చెరువుకు పోయినా కనబడతాయన్నారు. ఇన్ని మాట్లాడే జీవన్‌రెడ్డి కాంగ్రెస్ హయాంలో ఇక్కడి ప్రాంతవాసుల జీవనాధారమైన రోళ్ల వాగును ఎందుకు ఆధునీకరించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో సాగునీళ్లు, తాగునీళ్లకు గోస పడ్డ సంగతి ప్రజలకు తెలుసునన్నారు. రోళ్ల వాగును అప్పటి ఎంపీ కవిత సహకారంతో రూ.1.36కోట్లతో ఆధునీకరించి, వాగు సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి పెంచి 30వేల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నామన్నారు. దీనిపై సంతోషపడాల్సింది పోయి వంకర మాటలు మాటలు మాట్లాడడం బాధాకరమన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ప్రశాంతంగా ఉందన్నారు. కాంగ్రెస్‌ది భూకబ్జాల చరిత్ర, మాఫియా చరిత్ర అని దుయ్యబట్టారు. నాడు అధికారాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్, నేడు అధికార దాహంతో కొట్టుమిట్టాడుతున్నదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం, రోళ్ల వాగు ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న జీవన్‌రెడ్డికి తానొక్కటే సవాల్ విసురుతున్నానని, ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

### ఎట్లుండె జగిత్యాల.. ఎట్లయింది జగిత్యాల

కాంగ్రెస్ పాలనలో జగిత్యాల ఎట్లుండే..? ఇప్పుడు బీఆర్‌ఎస్ పాలనలో ఎట్లయిందో పోల్చుకోవాలని మంత్రి కొప్పుల జీవన్‌రెడ్డికి సూచించారు. జగిత్యాల జిల్లా కావాలనేది 50 ఏండ్ల నుంచి డిమాండ్ ఉందని, ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలను ఎందుకు తేలేదని ప్రశ్నించారు. భుజం మీద చేయి వేసి ముద్దుముద్దు ముచ్చట్లు చెప్పడం కాదు, అధికారం ఉన్నప్పుడు పని చేసి చూపించాలని అదే పాలకుడి తత్వమన్నారు. జీవన్‌రెడ్డి జీవితంలో ఒక్క సేవాకార్యక్రమం చేసిన చరిత్ర ఉన్నదా..? అని ప్రశ్నించారు. 2018 ఎన్నికల రిజల్ట్ గురించి జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు కూడా అర్థంలేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. భారతదేశంలోనే వీవీప్యాట్లను మార్చిన చరిత్ర లేదన్నారు. ఎన్నికల్లో సానుభూతి కోసం పాకులాడడం తప్పా మరోటి లేదన్నారు. కాంగ్రెస్ చేసే ఆరోపణలు ఎలక్షన్ కమిషన్‌ను కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, కార్తీక్, యూనుస్, విజయలక్ష్మి ఉన్నారు.

## కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ముడుపు

### సాంబశివనాగేశ్వరాలయంలో బీఆర్‌ఎస్ నాయకుల పూజలు

ధర్మపురి, నవంబర్ 13: బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి ఎమ్మెల్యేగా మరోసారి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ బుగ్గారం మండల కేంద్రంలోని సాంబశివనాగేశ్వరాలయంలో సోమవారం మంత్రి ఈశ్వర్ అభిమానులు స్వామివారికి పూజలు నిర్వహించి ముడుపుకట్టారు. నియోజకవర్గంలో అనేక మంది పేదలను ఆదుకున్న కొప్పుల ఈశ్వర్ మరోసారి ధర్మపురి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని స్వామివారిని మొక్కుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మల్లేశం, పట్టణాధ్యక్షుడు సత్తెన్న, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రెహమాన్, యశ్వంతరావ్‌పేట ఎంపీటీసీ లక్ష్మి, నాయకులు పూర్ణచందర్, శరత్‌చందర్, శివకృష్ణ, తిరుపతి పాల్గొన్నారు.



బుగ్గారం సాంబశివ నాగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఈశ్వర్ అభిమానులు

## ధర్మపురిలో 18 మంది నామినేషన్లు సక్రమమే

ధర్మపురి, నవంబర్ 13: శాసన సభ ఎన్నికలకు సంబంధించి ధర్మపురి నియోజకవర్గ స్థానానికి 18 మంది అభ్యర్థులు వేసిన నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ అధికారి దివాకర తెలిపారు. సోమవారం ధర్మపురి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల స్క్రూటీని నిర్వహించారు. నామినేషన్ దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 10న ముగియగా 18 మంది అభ్యర్థుల నుంచి 37 నామినేషన్ సెట్లను స్వీకరించామని, అందులో దరఖాస్తుల స్క్రూటీని అనంతరం ఒక్క నామినేషన్ కూడా తిరస్కరణకు గురికాలేదని, 18 మంది నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని వెల్లడించారు.

## మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న మాల సంఘం నాయకులు

పెగడపల్లి, నవంబర్ 13: నామాపూర్ గ్రామ కాంగ్రెస్, బీజేపీలకు చెందిన మాల సంఘం నాయకులు సోమవారం ధర్మపురి నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పార్టీలో చేరారు. కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మాల సంఘానికి చెందిన నాయకులు గునుకొండ భాస్కర్, దయాకర్, మల్లయ్య, గుమ్మడి రాజశేఖర్, చిన్న లచ్చయ్య, గురువయ్య, గంగయ్య, పెద్ద గురువయ్య, మల్లయ్య, పెద్ద లచ్చయ్య, గుమ్మడి పద్మ, నర్సమ్మ, పద్మ, గునుకొండ మరియమ్మ, జయసుధ, కటకం నీలమ్మ బీఆర్‌ఎస్‌లో చేరగా, మంత్రి ఈశ్వర్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రజిత-రమణాకర్, ఉప సర్పంచ్ సంతోష్, పార్టీ గ్రామాధ్యక్షుడు గంగరాజం తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్ నేతల ప్రచారం



తిమ్మాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 13: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్మపురి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వర్‌రావు, జువ్వాడి అశోక్‌రావు, భారతపు మంజుల-గుండయ్య, కస్తూరి నాగభూషణం, శ్రీనివాస్, తిమ్మాపూర్ సర్పంచ్ కాళ్ల శేఖర్, ప్రదీప్, ప్రసాద్, గడ్డం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 13: మద్దులపల్లి, నందగిరి అనుబంధ గ్రామం హనుమంతునిపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు అనూష-మల్లారెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, లక్ష్మణ్, బాబుస్వామి, ఎంపీటీసీ స్వాతి-తిరుపతిరెడ్డి, నందగిరి విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, మాదారపు కరుణాకర్‌రావు, ఇనుగాండ్ల మోహన్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, ఉమ్మెంతుల భాస్కర్‌రెడ్డి, బొమ్మెన స్వామి, కాశెట్టి సత్తయ్య, బాల్సాని శ్రీనివాస్, రాజశేఖర్‌గౌడ్, మల్లేశం, మహేందర్, తిరుపతి, విండో మార్కెట్ వైస్ చైర్మన్లు రాజశేఖర్‌రావు, ఆంజనేయులు, డైరెక్టర్లు వెల్మ సత్యనారాయణరెడ్డి, అజ్మీరా భూమానాయక్, పార్టీ గ్రామాధ్యక్షుడు రవి, తిరుపతి, స్వామి, తిరుపతిరెడ్డి, చిరంజీవి, కుమార్, రాజు, కొమురెల్లి, నర్సయ్య, ఏసురత్నం, ఎల్లయ్య, శ్రీనివాస్, బీరయ్య, లచ్చయ్య, రాజేశం ఉన్నారు.

వెల్గటూర్, నవంబర్ 13: కిషన్‌రావుపేటలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు బోగె రాజయ్య, సర్పంచ్ మేర్గు కొమురయ్య, ఉప సర్పంచ్ పూదరి రాజేందర్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ్, అల్లునూరి సతీశ్, కల్లు నారాయణ, పులి ఎల్లయ్య, తరాల్ల ఈరవ్వ, తాళ్లపెల్లి సత్యనారాయణ, గంధం నాగరాజు, లక్ష్మణ్, మల్లేశ్, శివ, కాంశెట్టి రాజేందర్, పిట్టల నాని, చందు ఉన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 13: గోవిందుపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అమ్జద్, నాయకులు మల్లా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.